తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ మంగళవారం 05-03-2024 పేజీల్-12

### ప్రజాశాంతి పార్టీలో చేరిన

# బాబూమోహన్

## వరంగల్‌నుంచి పోటీచేస్తానని ప్రకటన

**వరంగల్,మార్చి4:** ప్రముఖ నటుడు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్ కెఎ పాల్ సార్థంయలోని ప్రజా శాంతి పార్టీలో (చేరారు. సోమవారం పార్టీ చీఫ్ కేఏపాల్ సమక్షంలో బాబుమోహన్ పార్టీ కండువా కప్పుకున్నారు. కొద్ది రోజుల క్రితం బీజేపీకి గుడ్‌బై చెప్పిన మాజీ మంత్రి.. సోమవారం ప్రజాశాంతి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో బాబు మోహన్ మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజాశాంతి పార్టీ తరపున వరంగల్ నుంచి బరిలోకి

మిగతా 2లో..

### నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సీఎం

# సుడిగాలి పర్యటన

**నేడు సంగారెడ్డిలో ప్రధాని మీటింగ్ కు హాజరుకానున్న సీఎం**

**6న మహబూబ్ నగర్ పర్యటన**

**7వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటన**

**పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,మార్చి4:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారు అయింది. అయితే, రేపు ( మార్చ్ 5) సంగారెడ్డిలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే మీటింగ్ కు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఆ తర్వాత ఈనెల 6న మహబూబ్ నగర్ పర్యటనలో ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంను ఆయన ప్రారంభించనున్నారు. ఇక, 7వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటిస్తారు. అలాగే, కేటీఆర్

మిగతా 2లో..



### మార్చి 11నుంచి యాదాద్రి

# బ్రహ్మోత్సవాలు

18న స్వామి అమ్మవార్ల తిరు కళ్యాణోత్సవం

**యాదాద్రి,మార్చి4:** తెలంగాణ తిరుమల క్షేత్రంగా విరాజిల్లుతోంది యాదగిరి గుట్ట.. యాదాద్రీశుల వైభవం నలుదిశల్లోని భక్తజనులను అలరింపజేసేలా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. యాదాద్రి క్షేత్రంలో ఏటా ఫాల్గుణ మాసంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఫాల్గుణ శుద్ధ విదియ మొదలు శుద్ధ ద్వాదశి వరకు సశాస్త్రీయంగా, లోకోత్తరంగా ఉత్సవాలు నిర్వహిస్తారు. నిత్యపూజలు, కైంకర్యాలకు తోడు వేదమంత్రాల ఘోషతో

మిగతా 2లో..



# బీజేపీ హైకమాండ్ అవకాశమిస్తే చూద్దాం

**నేను సాధారణ కార్యకర్తను మాత్రమే**

**అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేస్తా**

**ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీపై గవర్నర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**హైదరాబాద్,మార్చి4:** పార్లమెంట్ ఎన్నికల బరిలోకి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రెడీ అవుతున్నారంటే అవుననే చెప్పాలి. దేవుడు కరుణించి భారతీయ జనతా పార్టీ హైకమాండ్ అవకాశమిస్తే చూద్దామంటున్నారు తమిళిసై. అటు అధిష్ఠానం కూడా కన్యాకుమారి లోక్‌సభ స్థానంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. తమిళనాడులోని లోక్‌సభ స్థానాలలో బీజేపీకి మంచి పట్టు ఉన్న స్థానం కన్యాకుమారి. దీంతో అక్కడ నుంచి తమిళిసైని పోటీ చేయించాలని బీజేపీ కసరత్తు చేస్తోంది. కన్యాకుమారిలో నాడార్ సామజిక వర్గం అత్యధికంగా ఉన్నారు. దీంతో అదే సామాజిక వర్గానికి చెందిన తమిళిసైకి ఇవ్వాలని బీజేపీ ఆలోచన చేస్తోంది. నాడార్ సామజిక వర్గానికి చెందిన నటుడు విజయ్ వసంత్‌పై తమిళిసైని పోటీ ఉంచేలా బీజేపీ కసరత్తు

మిగతా 2లో..

# 5 సీట్లలో ఏదైనా ఒక్కటి ఇవ్వండి

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్,మార్చి4:** తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వాతావరణం నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తులో ఉన్న సీపీఐ.. ఎంపీ సీట్‌పై ఆశలు పెట్టుకుంది. పొత్తులో భాగంగా ఎంపీ సీటు ఇవ్వాలని కాంగ్రెస్‌ని కోరుతుంది సీపీఐ. ఈమేరకు తెలంగాణలో 5 ఎంపీ స్థానాలు ప్రతిపాదించింది సీపీఐ. ఖమ్మం, నల్గొండ, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి ఎంపీ సీట్లలో ఏదో ఒక సీటు కేటాయించాలని కాంగ్రెస్‌కి విజ్ఞప్తి చేశారు తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ప్రతిపాధించిన 5 ఎంపీ స్థానాల్లో ఒక్కటైన ఇస్తుందని ఆశీస్తున్నట్లు చెప్పారు కూనంనేని. ఖమ్మంలో పార్లమెంటరీ నియోజక వర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్రంలోని మిగిలిన స్థానాలతో పోలిస్తే ఈ ఐదు ఎంపీ సీట్ల పరిధిలో బలంగా ఉన్నామని సీపీఐ చెప్తోంది. కాంగ్రెస్ సహకరించి ఒక సీటు కేటాయిస్తే.. గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంది సీపీఐ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో



పొత్తు పెట్టుకుని ఒక సీటు కేటాయించినట్టే.. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లోనూ ఒక సీటు కేటాయించాలని కోరుతోంది సీపీఐ. ఒక్క సీటైనా ఇచ్చేలా ఒప్పిస్తామని చెప్తున్నారు కూనంనేని. కమ్యూనిస్టులు ఉంటేనే ఇండియా కూటమికి స్ట్రెంత్ అని తమకు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానామైన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండియా కూటమీలో భాగంగా తమిళనాడులో సీపీఐకి డీఎంకే రెండు సీట్లు కేటాయించిందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో బీఆర్ఎస్ మనుగడ రోజురోజుకి తగ్గిపోతుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్లేస్‌ను బీజేపీ భర్తీ చేసేందుకు చేస్తున్న ప్లాన్స్‌ని కాంగ్రెస్ తిప్పికొట్టాలని చెప్పారు. సీపీఐ పొత్తుతో కాంగ్రెస్‌కి మరింత బలం చేకూరుతుందని కూనంనేని సాంబశివరావు చెప్పారు.

# భర్త వేధింపుల నుంచి రక్షించండి

## – సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహిళ ఆవేదన




**ఖైరతాబాద్:మార్చి 04(ప్రజా జ్యోతి)** తన భర్త వేధింపుల నుంచి రక్షించి తమ పిల్లల భవిష్యత్తు కోసం ఓ మార్గం చూపాలని దుండిగల్ కు చెందిన అజీమునీసా రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 2002 సంవత్సరంలో సోమక్కపేట గ్రామానికి చెందిన షేక్ సాజిద్ అలియాస్ యాకూబ్ అనే వ్యక్తితో తనకు వివాహం జరిగినట్లు తెలిపారు. తమకు ఒక కుమార్తె(20), ఒక కుమారుడు(18) ఉన్నారని తెలిపారు. ఎంతో అన్యోన్యంగా కొనసాగుతున్న తమ సంసారంలో 2012 వ సంవత్సరంలో తనకు వం-సకు సోదరి అయ్యే వ్యక్తితో తన భర్త అక్రమ సంబంధం పెట్టుకుని శారీరకంగా మానసికంగా వేధించేవాడని తెలిపారు. దీనిపై 2012 మార్చి నెల 14వ తారీఖున దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 2017 సంవత్సరంలో మేడ్చల్ అత్తవల్లి కోర్టులో తమకు భరణం కావాలని ఫీల్ వేయడంతో ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున ముగ్గురికి కలిపి 15000 రూపాయలు మె-యింటెనెన్స్ నిమిత్తం ఇవ్వాలని కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినా అతను కోర్టు ఆర్డర్ ను ధిక్కరించడంతో అప్పటి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. తదనంతరం ఆస్తులో పూర్తి భాగం ఇస్తానని పోలీసుల ముందు కాగితాలు రాసి ఇచ్చి ఇప్పుడు ఆ మాటను కూడా ధిక్కరిచ్చాడని తెలిపారు. ప్రస్తుతం తన కూలి డబ్బులతో ఇల్లు గడవడం మే కష్టంగా ఉందని అన్నారు. దీంతో పిల్లల భవిష్యత్తు అంధకారం గా మారిందని వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తమకు న్యాయం చేయాలని కోరారు .

### ‘ఐలా’ పరిసరాలలో జల, వాయు కాలుష్య

# సమస్యలు లేకుండా చర్యలు తీసుకోండి

## – ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మౌలాలి, మార్చి 4, (ప్రజాజ్యోతి):** మౌలాలి పారిశ్రామిక వాడ (ఐలా) పరిసరాలలో భూగర్భ జల, వాయు కాలుష్య సమస్యలు పునరావృతం కాకుండా ఆయా విభాగా ల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం మౌలాలి పారిశ్రామిక వాడలోని(‘ఐలా’) కార్యాలయం లో నిర్వ హించిన కన్వర్జేన్స్ సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన అధి కారులనుద్దేశించి మాట్లా డుతూ... మల్కాజిగిరి నియోజక వర్గం పరిధి లోని మౌలాలి పారిశ్రామిక వాడ కు ఆనుకుని ఉన్న శ్రీ నగర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమలు నుంచి విడుదలవుతున్న వ్యర్థా లతో భూగర్భ జలాల కాలుష్యం, వాతావరణ కాలుష్యం తదితర సమస్యలతో స్థానికులు అనేక ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారని తెలిపా రు. స్థానిక ప్రజలకు ఈ సమస్యలు పదే పదే తలెత్తకుండా,అధికారులు ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల అధికా రులను ఆయన ఆదేశిం చారు. ఖాళీ ప్రదేశాల్లో మురుగు నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నాలా ద్వారా సరైన మార్గంలో వర్షపు నీరు, మురుగు నీరు ప్రవహించే విధంగా జీహె చ్ ఎంసీ ఇంజనీ రింగ్, జలమండలి, ఐలా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమన్వ యంతో వ్యవహరిస్తూ ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావే శంలో ‘ఐలా’ కమిషనర్ తుల్యా నాయక్, ప్రాజెక్ట్ ఇంజినీర్ అనిల్ కుమార్, ఛైర్మన్ సత్యనారాయణ రాజు, పొల్యూషన్ కంట్రో ల్ బోర్డ్ (పీసీబీ) ఈఈ రాజేందర్, జలమండలి డీజీఎం అశ్రిత, మేనేజర్లు వేణుగోపాల్ నాయుడు, వేణు గోపాల్, ఏఈలు శ్రీకాంత్, స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ ఇండస్ట్రియల్ ఛైర్మన్ సుహర్ లత, జవహర్ న గర్ కార్పొరేషన్ కార్పొరే టర్ ఏకె మురుగేష్, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, ఇబ్ర హీం, శ్రీనగర్ కాలనీ పెద్ద లు రఫీక్, నయీమ్, సూర్య ప్రకాష్, చందు, శ్రీనివాస్, వేణు, ఐలా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు స్థలం కేటాయించాలి

## – ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శైలజ



**మల్కాజిగిరి, మార్చి 4, (ప్రజాజ్యోతి):** మల్కాజి గిరి నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శైలజ కోరారు. ఈ మేరకు సోమవారం ఆమె, అధ్యాపకులతో కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం డిగ్రీ కళాశాల తరగతులు నిర్వహిస్తున్న ప్రదేశంలో అదనపు గదుల కొరకు ఎస్ డిఎఫ్ నిధుల ద్వారా బడ్జెట్ కేటాయిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బండి రాజు, అధ్యాపకులు డాక్టర్ బ్రిజేష్, డాక్టర్ చంద్రయ్య , డాక్టర్ రమేష్, డాక్టర్ జగన్, డాక్టర్ రవీందర్ తదిత రులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల్లో ధరణి స్పెషల్ డ్రైవ్: తహసీల్దార్ ఉమాశంకర్






**సిర్గాపూర్ మార్చి 04(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని సోమవారం ఖాజాపూర్,పోచపూర్, గోసాయిపల్లి గ్రామాలల్లో తహసీల్దార్ ఉమాశంకర్ ధరణి గ్రామసభ నిర్వహించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఉమాశంకర్ మాట్లాడుతూ ధరణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు రెవెన్యూ రికార్డులను అధికారుల దృష్టికి తెచ్చారు.సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రైతులకు తెలిపారు. ధరణి సవరణకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ఎం.నారాయణ ఉన్నారు.

# వైభవంగా రేణుకా ఎల్లమ్మ జమదగ్నిల కళ్యానోత్సవం

**మెదక్ ప్రజాజ్యోతి :శ్రీమాతా రేణుక ఎల్లమ్మ 30** వార్షికోత్సవం మెదక్ పట్టణ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా సోమవారం శ్రీ మాత రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కల్యాణోత్సవం కార్యక్రమంలో గౌడ సంఘం పెద్ద గౌడ్ కనకమూతి సిద్ధరామ గౌడ్ నివాసం నుండి అమ్మవారి పుస్తెమెట్టెలతో పాటు ఎరుకల గంప తదితర వస్తువులను ప్రత్యేక రథం ద్వారా ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. ఈ ఊరేగింపులో ప్రజలను ఆకట్టుకునే విధంగా కాంతారాలు, బేతాళుల వేషధారణలతో విన్యాసాలు చేస్తూ ముందు ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంతేకాకుండా యు-ంవకులు డీజే సౌండ్ తో రకరకాల విద్యుత్ కాంతుల దీపాలతో పట్టణంలోని మార్కెట్ ఫతేనగర్ రామదాస్ చౌరస్తా బస్టాండ్ ఆటోనగర్ మీదుగా రేణుక మాత ఆలయం కు భారీ ఊరేగింపుతో సాగింది. అనంతరం వేద పండితులు రాజుశర్మ, శ్రీనివాస్ శర్మ, కృష్ణమూర్తి సిద్ధాంతి, వేదవ్యాస్, శ్రీవాండ్ల శ్రీనివాస్ శర్మ, లింగమూర్తి శర్మ మంత్రాల మధ్య రేణుక ఎల్లమ్మ జమదగ్నిల వివాహాన్ని వైభవంగా నిర్వహించారు. మెదక్ పట్టణంలోని సంఘ సభ్యులతో పాటు వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు ఆలయ అధ్యక్షులు కొండ సురేందర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, సంఘం డైరెక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## పర్వత్‌పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు ప్రారంభించిన రిటైర్డ్ టీచర్ నర్సిరెడ్డి



**బషీరాబాద్ మార్చి 04 ప్రజ జ్యోతి** బషీరాబాద్ మండలంలో పర్వత్ పల్లి గ్రామంలో 10 లక్షల ఎన్ఆర్ఈజివిఎస్ సీసీ రోడ్డు పనులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రిటైర్డ్ టీచర్ నర్సిరెడ్డి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మా గ్రామానికి నిధులు మంజూరు చేసినందుకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మరిన్ని నిధులు ఇచ్చి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడపాలని కోరారు. మరియు బాబు నాయక్ తండ సూర్య నాయక్ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది, జలాల్పూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్డు పనులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాశిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలిచుకలపై తల్లిదండ్రులకు అవగాహన

**తాండూర్ మార్చి 4 ప్రజా జ్యోతి :-** చిన్నారులు ఎవ్వరు కూడ పోలియో బారిన పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్నామని ఏఎన్ఎం పుష్పమా చెప్పారు. సోమవారం రోజు తాండూర్ మండలం బెల్కటూర్ గ్రామంలో అప్పుడే పుట్టిన శిశువును మొదలుకొని ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు అందరికి కూడ పోలియో చుక్కలు వేయించడం కోసం తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మహానంద, పద్మావతి ఉన్నారు.



## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సతీష్ కుమార్



**బషీరాబాద్ మార్చి 4 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం జలల్ పూర్ గ్రామంలో ఎన్నో రోజుల నుండీ స్కూల్ వెనకాల మురికి కలువతో రోడ్ లేక గ్రామస్తులు నానా ఇబ్బందులు పడ్డారు బషీరాబాద్ మండలం జలల్ పూర్ గ్రామంలో ఎన్నో రోజుల నుండీ స్కూల్ వెనకాల మురికి కలువతో రోడ్ లేక గ్రామస్తులు నానా ఇబ్బందులు పడ్డారు తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డి గెలిచిన వెంబడే జలాల్ పూర్ గ్రామానికి సీసీ రోడ్ మంజూరు చేసినందుకు తాండూర్ ఎమ్మెల్యేకు, మరియు బషీరాబాద్ మండల ఇన్చార్జి సత్యనారాయణ రెడ్డికి గ్రామం తరపు నుండి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సతీష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు చేశారు. ఈ సందర్భంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ మా గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మా గ్రామంలో గల్లిగల్లి లో సిసి రోడ్డు వేసుకోవడంతో అద్భుతంగా తీర్చిదిద్దుడు ఇలాంటి అభివృద్ధిలు మరియు ఆరు గ్యారెంటీ ల స్కీం లు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సతీష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాక్ పోలింగ్

– 145 మంది విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నారు

– ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు





**ధారూర్ మార్చి 04(ప్రజా జ్యోతి)** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సందడి నెలకొంటుంది. మరోవైపు విద్యార్థుల్లో సైతం ఎలక్షన్ జోష్ పెరిగింది.ఈ తరుణంలోని సోమవారం నాడు ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించి విద్యార్థులకు ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు టి ఉదయ్ కుమార్.ఆధ్వర్యంలో విద్యార్థులు ఉత్సాహంగా మాక్ పోలింగ్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు, నామినేషన్ వేయడం, విద్యార్థులు బారులు తీరారు, లోపలికి వెళ్ళగానే ఓటర్ స్లిప్ ఇవ్వడం,సంతకం చేసిన తర్వాత బ్యాలెట్ తీసుకొని బ్యాలెట్ పేపర్ పై గుర్తుపై సింబల్ పెట్టడం,తర్వాత బ్యాలెట్ పేపర్ తీసుకొని బాక్స్ లో వేయడం,ఓట్ల లెక్కింపు అయిన తర్వాత ఎన్నికల గెలుపొందిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలు జారీ చేసే తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయ అవగాహన గురించి ఓటింగ్ గురించి ఎలక్షన్ ఏ విధంగా ఉంటుంది అని అంశంపై వివరణ చెప్పడం జరిగింది.దీనిపై విద్యార్థులు ఎన్నికలు ఏ విధంగా ఉంటాయని అంశంపై విద్యార్థులు ప్రత్యక్షంగా ఓటు వేయడానికి బారులు తీరు, మరియు ఓటర్ స్లిప్పులు పరిశీలించడం,ఏజెంట్గా కూర్చోవడం,బ్యాలెట్ పేపర్ ఇవ్వడం ఓటు గుర్తుపై ఎలా వేయాలి వేలుపై సింకు వేయడం ఎలక్షన్ అధికారులుగా విధులు నిర్వహించడం,ఇవన్నీ ప్రత్యక్షంగా విద్యార్థులు చేయడం జరిగింది,ఈ అంశంలన్ని విద్యార్థులు తెలుసుకొని సంతోష వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కూడా మాక్ పోలింగ్ లో పాల్గొనడం జరిగింది,ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు యాదగిరి,విష్ణువర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి,శ్రీనివాస్ లాలయ్య,గౌరీ శంకర్, అస్రు బేగం,శ్రీనివాస్,వెంకటేశం శాంతమ్మ,రవి,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సేవ కేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి




**కీసర. మార్చ్.04.(ప్రజా జ్యోతి)** నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ గతంలో ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న వారు ఏదైనా తప్పిదం వల్ల కరెంటు బిల్లు %ఖూజ% నెంబరు ,గ్యాస్ బిల్లు నెంబరు, ఏదైనా ఇతర తప్పులు ఉన్నచో వారు నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ జి .రాజేంద్ర కుమార్ మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం కృషి ఉప్పలపాటి శ్రీకాంత్




**శేరిలింగంపల్లి, మార్చ్04 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలను స్టాండింగ్ కమిటీలో ప్రస్తావించి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తా జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మయూరి నగర్ కాలనీ వాసులు. ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను స్టాండింగ్ కమిటీలో ప్రస్తావించి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను గుర్తించి విశేష అభివృద్ధి కోసం కృషి చేస్తానని శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మయూరి నగర్ కాలనీ వాసులు చంద్రిక, జహంగీర్,కృష్ణ ,ప్రవీణ్ రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి,వెంకటరామిరెడ్డి ,హరిబాబు,సుదీర్ , క్రాంతి,అంజన్, సంతోష్ ,గోపాల్ రెడ్డి,హరిబాబు, వర ప్రసాద్, సాహిత్య, రాధాకృష్ణ,శేషు,రాజు,వర్మ , సోమరాజు,రాధాకృష్ణ ఆంజనేయులు చౌదరి, సురేంద్ర,పవన్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సానికుడిలాగా పని చేయాలి

వి జగదీశ్వర్ గౌడ్

– ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన



**శేరిలింగంపల్లి,మార్చి04(ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,ప్రతి కార్యకర్త ఒక్క సానికుడిలాగా పని చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బస్తీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని సమీక్ష సమావేశం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందు,గోపాల్ గౌడ్,ఫాజిల్,గణేష్,రవి యాదవ్,వినయ్ రెడ్డి,గల్ రెడ్డి,వెంకటస్వామి,అప్పల్ కుమార్ యాదవ్,యోగి రెడ్డి,యాదయ్య గౌడ్,రవి కుమార్,నర్సిములు,దాస్,ఆకాష్,లక్ష్మీ బాయి,సైదమ్మ, ఏడుకొండలు,రిషి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే ముబారక్..!

"ముబారక్" జన్మదిన వేడుకలు జరిపిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే తదితరులు

**నందిగామ, మార్చి 04(ప్రజాజ్యోతి):** హ్యాపీ బర్త్డే ముబారక్ ఖాన్ అంటూ పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు షాద్ నగర్ పట్టణ మైనార్టీ యువ నాయకుడు ముబారక్ అలీ ఖాన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య, మైనార్టీ నేత మహమ్మద్ అలీ ఖాన్ బాబార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, సయ్యద్ ఖదీర్, రాయికల్ శ్రీనివాస్ తదితర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముబారక్ కు తినిపించారు.



# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం..!

– ఎంపిటిసి కొమ్ము కృష్ణ



**నందిగామ, మార్చి 04 (ప్రజాజ్యోతి):** గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఎంపిటిసి కొమ్ము కృష్ణ అన్నారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ ముందు ఎమ్మెల్యే నిధులు 20 లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధికి ప్రజలు అందరూ సహకరించాలని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, అంతయ్య, కుమ్మరి కృష్ణ, సుమన్, శ్రీశైలం, తడకల జంగయ్య, సత్తిపండు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఘనంగా రెడ్‌బుల్ సోప్‌బాక్స్ రేస్




**హైదరాబాద్, మార్చి 04 (ప్రజా జ్యోతి) :** రెడ్ బుల్ సోప్ బాక్స్ రేస్ ఫిల్మ్ నగర్ లోని రామానాయుడు స్టూడియోలో ఘనంగా నిర్వహించినట్లు రేస్ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోప్ బాక్స్ రేస్, రెడ్ బుల్ దీర్ఘకాలిక ఐపి స్పెయిన్, ఇటలీ, యుకె, యుఎస్ఎ, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలతో సహా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. గురుత్వాకర్షణ శక్తితో నడిచే సోప్ బాక్స్ వాహనాలను రూపొందించడంలో ఈ ప్రాంతం నలు మూలల నుంచి వచ్చిన బృందాలు తమ చాతుర్యాన్ని, అభిరుచిని ప్రదర్శించడంతో ఈవెంట్ అద్భుతంగా జరిగిందన్నారు. భారతదేశం అంతటా 23 వివిధ రాష్ట్రాల నుంచి 3300 రిజిస్ట్రేషన్లు జరగ్గా, 28 వాహనాలు హైదరాబాద్ మీదుగా ప్రయాణించాయని అన్నారు. ఈ కార్యక్రమానికి భారత మాజీ చెస్ క్రీడాకారిణి తానియా సచ్ దేవ్, భారత హాకీ క్రీడాకారుడు మన్ ప్రీత్ సింగ్, హాకీ దిగ్గజం లాల్ రెమ్ సియామి, డాకర్ ర్యాలీ 2 ఛాంపియన్ హరిత్ నోవా, వాల్ ఆఫ్ ఇండియన్ ఫుట్ బాల్ టీం గుర్ ప్రీత్ సింగ్ సంధు తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారని తెలిపారు.

## మహిళలు అన్నీ రంగాలలో ముందుండాలి

– టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాఎస్ఎం హుస్సేని (ముజీబ్)

**హైదరాబాద్ ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు గృహకల్ప కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనోరమ స్వామి గౌడ్, డా.కే.బి.సంధ్య, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (అనస్తీషియా) ఈ.ఎస్.ఐ.ఆసుపత్రి, డా.సోమవతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనాటమీ),షాదన్ మెడికల్ కాలేజ్, అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి, సీమ ముజీబ్, కుమారి బి.రేచల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రభుత్వ డెంటల్ కళాశాల, ఆర్. రంజన, సీనియర్ కామ్రేడ్, పీ.వి.జి.రాణి, గజెట్టెడ్ లైబ్రరియన్, జిల్లా సంయుక్త కార్యదర్శి సుజాత మరియు గీత ప్రత్యేక ఆహ్వానితులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ యూనిట్ల మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు, జిల్లా మహిళా ఉద్యోగులకు, కార్యవర్గ సభ్యులకు డాక్టర్ ముజీబ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ, రానున్న రోజుల్లో మహిళలు అన్ని వర్గాల్లో మరింత సమర్థవంతంగా పనిచేయగలరని ఆశిస్తూ "అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు" తెలిపారు.



## పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్




**శేరిలింగంపల్లి,మార్చ్04(ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీలో అంగన్వాడి సెంటర్లో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీవర్ కాలనీలో గల అంగన్వాడి సెంటర్లో మార్చి మూడవ తేదీ ఆదివారం రోజు పోలియో చుక్కల కార్యక్రమం ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.ఈ ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశమని అన్నారు.పిల్లలకు ప్రతిసారి రెండు పోలియో చుక్కల ను వేయడం వలన పిల్లలు పోలియో వ్యాధి సోకదని అన్నారు.ఈ విషయంలో తల్లిదండ్రులు తప్పు చేయవద్దని కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.నేతాజీ నగర్ కాలనీలో ఈ పోలియో చుక్కల కార్యక్రమం ఇంటింటికి వచ్చి నిర్వహించడం జరుగుతుంది కావున తమరి పిల్లలకు కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని, భవిష్యత్తులో వారు పోలియో బారిన పడద్దని నిర్లక్ష్యం చేయక పోలియో చుక్కలు వేయించాలని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ అన్నారు అంగన్వాడీ టీచర్ మనీలా ప్రభుత్వ ఆసుపత్రి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న 12 మంది అరెస్ట్



**మొయినాబాద్, మార్చ్ 4 (ప్రజా జ్యోతి):** కోడి పందాలు నిర్వహిస్తున్న 12 మందిని రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు అరెస్ట్ చేసారు. ఇందుకు సంబంధించి మొయినాబాద్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొయినాబాద్ మండలం సురంగల్ గ్రామా పరిధిలోని కృష్ణ రెడ్డి మాన్ సో ఫామ్ హౌస్లో సోమవారం కోడిపందాలు ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు దాడి చేసి 12 మందిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు అప్పగించారని తెలిపారు. నిందితులతో పాటు రూ.1,01,470 నగదు మూడు కోడిపుంజులు, చనిపోయిన మూడు కోడిపుంజులు, 34 కోడికి కట్టే కత్తులు, 12 మొబైల్ ఫోన్లు, మూడు కార్లు తమకు స్వాధీనం చేశారని సీఐ తెలిపారు. నిందితులు దెంకాని శ్రీనివాస్, యార్లగడ్డ శ్రీచరణ్, బాణావత్ వసంత్ నాయక్, ఇళ్ల అంజి, తన్నీరు మధు, కుంచాల మాధవ రావు, తన్నీరు నరేంద్ర, తన్నీరు శివ, తాతినేని సాయిప్రసాద్, కొడెదల హరీష్, సానబోయిన హనుమంతు, మాట్లా వివేకానందాలను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమురి రాంరెడ్డి

– రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలి



**ఇబ్రహీంపట్నం, మార్చి 04 (ప్రజాజ్యోతి):** మంచాలలోని దండేటికార్ పంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం మంచాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి పూర్తిస్థాయిలో ప్రచారం చేస్తూనే రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలన్నారు. భువనగిరి పార్లమెంటు స్థానం భారీ మెజార్టీతో గెలిపించి సత్తా ఏమిటో చూపించాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నాయకులు కార్యకర్తలు తన దృష్టికి తేవాలని సమస్యలను ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీసర్పంచులు, ఎంపీటీసీలు, మండల కో ఆప్షన్ సభ్యులు, ఎంఆర్ఆర్ యువసేన, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

## యెన్కెపల్లి పంచాయతీ పాలక వర్గం పదవి విరమణ శుభాకాంక్షలు






**మొయినాబాద్, మార్చ్ 4 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మండలం యెన్కెపల్లి గ్రామ పంచాయతీ పాలక వర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా సోమవారం పదవి విరమణ సమావేశం నిర్వహించారు. ఐదు సంవత్సరాలు తమ గ్రామానికి సేవలు అందించిన పాలకవర్గానికి ధన్యవాదం తెలిపి వీడ్కోలు పలికారు. ప్రత్యేక అధికారి ఆశాజ్యోతి, పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో సర్పంచ్ చందన చంద్రయ్య. ఉప సర్పంచ్ జల్లెల వెంకటమ్మ. గ్రామ వార్డు సభ్యులు, గొంగళ్ల అమరేందర్ రెడ్డి, అనిమొని సురేష్, న్యాలటి శ్రీలత. పెంద్యాల దానయ్యలను ఘనంగా సన్మానించారు. వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సునీల్. జెల్లెల్ల అమృత. కుమ్మరి సుధాకర్, న్యాలటి సుమలత, ముదిగొండ పావని సురేష్ యాదవ్, బిల్ కలెక్టర్ రంజిత్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ మాధవి. అంగన్వాడి టీచర్ అరుణ జయశ్రీ. తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శివకుమార్. ఉపాధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవలు అందించిన పాలకవర్గాన్ని అభినందించి వారికి వీడ్కోలు పలికి శుభాకాంక్షలు పలికారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతుల భూ సమస్యల పరిష్కారం

– ప్రభుత్వ ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి

– కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రెవెన్యూ వ్యవస్థకు పూర్వవైభవం





**యాచారం, మార్చి 04 (ప్రజాజ్యోతి):** కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు, ప్రభుత్వ ధరణి కమిటీ సభ్యులు సోమవారం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి సమస్యలపై రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను తహసిల్దార్ అయ్యప్పను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోదండ రెడ్డి నివాసంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ధరణి భూ సమస్యల స్పెషల్ డ్రైవ్ లో భాగంగా క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకున్నామన్నారు. పేరు, సర్వేనెంబర్, భూ విస్తీర్ణం ఇతర ఏ విధమైన భూ సమస్యల పరిష్కారం కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలని ఈ విషయంలో ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయన్న విశ్వాసం రైతుల ముఖాల్లో క్రమేణా బలపడుతుందని విషయాన్ని గమనించామని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులు తహసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లాస్థాయి కార్యాలయాల అధికారులను ఆశ్రయించినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. మరోవైపు గత ప్రభుత్వం రైతుల భూ యాజమాన్య హక్కులను దివాలా తీసిన విదేశీ కంపెనీలకు కట్టబెట్టిందని భయభ్రాంతులకు గురిచేసి నిషేధిత జాబితాలోని భూములు ప్రభుత్వ భూములని భయపెట్టి భూ అక్రమణలకు పాల్పడిందని అన్నారు. రాష్ట్ర ఏర్పడ్డాక రెవెన్యూ వ్యవస్థను ధ్వంసం చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ చిన్న చిన్నాబిన్నమయ్యిందని దీంతో రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఉందని రెవెన్యూ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకొస్తుందని అన్నారు. కార్యక్రమంలో లీఫ్స్ సంస్థ ప్రతినిధి సునీల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రటి ఎండలో చేతులకు పొక్కులోస్తుండగ పనిచేస్తే నెలలు గడుస్తున్న కూలీలకు రూపాయి అందని నయా పైసా.

బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

**రాయపోల్ మార్చి 4 ప్రజా జ్యోతి**

ఉపాధి హామీ పథకంలో నెలలు గడుస్తున్నా పనిచేసిన కూలీలకు రూపాయి అందని నయా పైసా అని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు,ఈ సందర్భంగా బ్యాగరి వేణు



మాట్లాడుతూ సోమవారం నాడు గజ్వేల్ మండల్ జాలిగామ గ్రామం వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పని నడుస్తున్న చోటికి బ్యాగరి వేణు వెళ్లిన సందర్భంగా కూలీలు ఎండకు ఎండి చేతులకు పోక్కులు వచ్చేటట్టు చేసిన పనులకు నెలలు గడుస్తున్న వేతనాలు రాలేదని కూలీల కోసలను వేణు కు వెల్లరించారు,ఈ సందర్భంగా డి బిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు మాట్లాడుతూ చేసిన పైసలు రాక మళ్ళీ ఉపాధి హామీ పనికి రావాలంటే కూలీలు నిరుత్సాహానికి గురవుతున్నన్నారు, ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ద్వారా కూలీలకు రెండుసార్లు ఫోటో దిగడం చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ను వెంటనే రద్దు చేయాలని కూలీల తరపున డిమాండ్ చేస్తూ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరాడు.

## డ్రోన్ సేవలను రైతులు వినియోగించుకోవాలి

-ఏ ఓ నాగేందర్ రెడ్డి

**మర్కూక్ మార్చి 04(ప్రజాజ్యోతి )**

మర్కుక్ మండలంలోని కొండపోచమ్మ రైతు ఉత్పత్తి దారుల సంస్థ, రైతుల వరి పొలాల్లో డ్రోన్ ద్వారా పిచికారి చేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి పాల్గొని ఇఫ్కో సంస్థ వారు అందించిన ఈ డ్రోన్ ను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం కూలీల కొరత మరియు తక్కువ కాలంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారి చేయడానికి ఈ డ్రోన్ ఉపయోగపడుతుందని తెలియజేశారు. దీని ద్వారా పిచికారి కి అవసరమయ్యే నీటి అవసరం, వాతావరణ కాలుష్యం తగ్గుతుందని మరియు రైతుకు అయ్యే ఖర్చు కూడా తగ్గుతుందని తెలియజేశారు. ఇఫ్కో సంస్థ సిద్దిపేట జిల్లా అధికారి చంద్రబాబు మాట్లాడుతూ రైతులు నానో యూరియాను వాడాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఉత్పత్తిదారుల సంస్థ సీఈవో శ్రీనివాస్ వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్, విష్ణువర్ధన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మర్కూక్ మార్చి 04(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం పెద్ద బోయిన సుగుణమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు జుట్టు సుధాకర్, పెద్ద బొయిని ఎల్లం,రాములు,రమేష్, తదితరులు ఉన్నారు.



# జవాన్ చంద్రం సేవలు దేశంలో మరువలేనివి

– ఆర్మీలో 20 సంవత్సరాలు ఉద్యోగం చేసి తన సొంత ఊరికి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు

ఆర్మీలో పనిచేసి రిటైర్మెంట్ అయిన సందర్భంగా అభినందనలు తెలిపిన తొగుట సిఐ లతీఫ్, ఎస్సై రఘుపతి

రాయపోల్ మార్చి 4 (ప్రజా జ్యోతి)

గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో జన్మించి, భారత సైనికుని వరకు ఎదిగిన అనాజిపూర్ కు చెందిన నీల చంద్రం సేవలు మరువలేనివని తొగుట



సిఐ లతీఫ్ పేర్కొన్నారు.. మండలంలోని అనాజిపూర్ లో జరిగిన నీల చంద్రం పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ మాట్లాడారు.రాయపోల్ మండలంలోనే మొదటి సైనికునిగా పనిచేసిన నీల చంద్రం 20 ఏళ్ళు పనిచేసి ఎంతో త్యాగం చేశాడన్నారు. ఆయన ఎదుగుదలకు తల్లిదండ్రులు, భార్య, పిల్లలు, స్నేహితులు ఎంతో సహకారాన్ని అందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు.. నేటి యువత చంద్రం ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవలన్నారు. తాను సైనికుడుగా పనిచేస్తూనే ఆజాద్ ఆర్మీ అకాడమీ ని ఏర్పాటు చేసి 32మంది సైనికులకు తయారు చేయడం గర్వకరమన్నారు. స్వంత గ్రామంలో చంద్రం కోసం ఇంత పెద్ద ఎత్తున ప్రేమ పూర్వక సభను ఏర్పాటు చేసిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.. సైనికునిగా చేరాలనే మక్కువతో తాను భారత సైన్యంలో చేరడం జరిగిందని నీల చంద్రం తెలిపారు.సైనికునిగా ఎన్నో కష్టాలు పడినప్పటికీ భారత మాత బిడ్డగా గర్వించడం జరిగిందన్నారు..తనకు కుటుంబీకులతో పాటు స్నేహితులు, ఉ




పాధ్యాయులు ఎంతో సహకారాన్ని అందించడం జరిగిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అంతకు ముందు నీల చంద్రం కు ఘన స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు.. కార్యక్రమంలో రాయపోల్ ఎస్ఐ రఘుపతి, ఉమ్మడి మండల పిఏసిఎస్సి వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్ తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు రాజగోపాల్, బిజెపి మండలాధ్యక్షుడు రాజా గౌడ్. భాగన్నగారి రవీందర్ రెడ్డి, నీల స్వామి, గజ్వేల్ రామచంద్రం. గల్వ సంతోష్ రెడ్డి ముత్యం, బాలరాజు గౌడ్ సిద్దంకి ప్రభాకర్ రెడ్డి లతో పాటు ఉపాధ్యాయులు షౌకత్ అలీ మధుసూదన్ తో పాటు ఉపాధ్యాయుల బృందం. వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# లఖ్ పతీ దీదీ పథకంపై అవగాహన

**దౌల్తాబాద్/ రాయపోల్: మార్చి 4 (ప్రజా జ్యోతి)**

దౌల్తాబాద్ మండల కేంద్రంలోని దౌల్తాబాద్ రాయపోల్ ఐకెపి కార్యాలయంలో వివోఏ లకు లఖ్ పతీ దీదీ పథకంపై అవగాహన కల్పించేందుకు ముఖ్య



అతిథిగా డిపిఎం వాసుదేవన్, ఏపీఎం కిరణ్ హాజరై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం రెండు రోజులు ఉంటుందని తెలిపారు.

ఈ పథకం కేంద్ర ప్రభుత్వ పథకం అని మహిళ సాధికారతే ఈ పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. మహిళలు బ్యాంకు ద్వారా, సిఐఎఫ్, శ్రీనిధి ద్వారా లోన్లు తీసుకొని వారి అభివృద్ధి చెంది లక్షాధిపతిగా కావాలని ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నారు . ప్రతి గ్రామ సంఘం నందు 80 మంది మహిళలను లఘుపతులుగా తీర్చిదిద్దడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి సెర్ప్ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించి వారి వారి జీవనం విధానం



మెరుగుపరచుకోవడం కోసం ఎల్లప్పుడు కృషి చేయడం జరుగుతుంది. మహిళలందరూ అక్షరాస్యత పై శ్రద్ధ వహించాలన్నారు. చదువురాని మహిళలకు వారికి చదువు పైన అవగాహన కల్పించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘంలో మహిళలకు స్కిల్ ట్రైనింగ్ పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్, దౌల్తాబాద్ మండలాల ఏపీఎం లు కిషన్, దుర్గాప్రసాద్ సిసిలు కిష్టయ్య బాలరాజ్ ప్రవీణ్ నాగరాజ్ రవి దర్ సిఏలు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సిద్దిపేట (జగదేవపూర్)ప్రజాజ్యోతి :**

విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు.



జగదేవ పూర్ మండలంలోని తిగుల్ జిల్లాలోని పరిషత్ ఉన్నత పాఠశాల (1998–1999) పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు తిగుల్ లో ఓ వ్యవసాయ క్షేత్రంలో సోమవారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనంతో 25 సంవత్సరాల తర్వాత వారంతా ఒక చోట చేరి కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవని, ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ, యోగక్షేమాలు పంచుకున్నారు. ఆట పాటలు డాన్స్ లతో సందడి చేశారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని అన్నారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనీవని ,విద్య బుద్దులు నేర్పిన గురువులు మధుసూదన్, వెంకటేశం తదితరులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వె-ుమెంట్ లను అందజేసి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోట రమేష్, మాణిక్యం, మల్లేశం, కనకయ్య, అశోక్, పంచాక్షరీ, నర్సిములు, భాస్కర్, కుమార్, రాఘవేందర్, నవీన్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, కొండల్ రెడ్డి, రవి, సత్యం, బిక్షపతి, దేశమంతరెడ్డి, భాగ్య, మయూరి, అర్చన, కరుణమేరీ, గాయత్రీ, కవిత, సునీత, మౌనిక, శంకర్, కరుణకర్ రెడ్డి, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

తొగుట మార్చ్ 04 (ప్రజా జ్యోతి ): చందాపూర్ గ్రామానికి చెందిన బేజుగామ మల్లయ్య గ్రామ సాఫయి కార్మికుని భార్య బేజుగామ మల్లవ్వ కొద్దిరోజుల క్రితం అనారోగ్యముతో మృతి



చెందింది. ఆ విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి తహసీల్దార్, శ్రీకాంత్ తోగుట (స్పెషల్ ఆఫీసర్ ) పంచాయత్ కార్యదర్శి మహేశ్వరి మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు వాళ్లతో కలిసి 50కి బియ్యం అందజేశారు బొడ్డు నర్సింలు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నేను ఎంతో రుణపడి ఉన్నానని ఇకముందు కూడా నా గ్రామానికి సేవ చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో మహిళా వివో లీడర్ లక్ష్మి. సి ఏ స్వర్ణలత. ఫీల్డ్ అసిస్టెంట్ కవిత.కరోబార్ షాదుల్లా ఆశా వర్కర్ రాజ కళ మొదలైన వాళ్ళు పాల్గొన్నారు

## చిన్న కిష్టాపూర్ గ్రామంలో ఉచిత మగ్గం వర్క్ శిక్షణ

**సిద్దిపేట (జగదేవపూర్) ప్రజాజ్యోతి :**
నాబార్డ్ సహకారం తో కుకునూరు పల్లి మండలం చిన్నకిష్టాపురం గ్రామంలో మగ్గం వర్క్ మరియు ఫ్యాబ్రిక్ పెయింటింగ్ పై ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం




జరిగింది. ఐఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎస్ హెచ్ జీ మహిళలకు 30 మందికి 20 రోజులపాటు ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎం ఆనంద్, సీసీ నాగరాజు పంచాయతీ కార్యదర్శి రవి, సంస్థ డైరెక్టర్ రాజలింగం, వివోఏ మంగ పాల్గొని ప్రారంభించారు. 20 రోజుల శిక్షణలో భాగంగా నేర్చుకునే మహిళలకు మధ్యాహ్న భోజనంతో పాటు వేయి రూపాయల స్టయిఫండ్ అందజేయబడుతుంది. కావున ఇట్టి శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అదనపు ఆదాయాన్ని పొందాలని ఏపీఎం మహిళలను కోరారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## గొర్రెల పథకం గోల్‌మాల్‌పై ఆరా

హైదరాబాద్,మార్చి4:
గొర్రెల పథకం నిధుల గోల్‌మాల్‌పై ఏసీబీ దర్యాప్తు వేగవంతం చేసింది. గొర్రెలు, ఆవులు, బర్రెల స్కీంలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగమైన విషయం తెలిసిందే. కేసుల నుంచి తప్పించుకోవడానికి ఈ ల్యాబ్‌లో డాక్యుమెంట్స్ ట్యాంపరింగ్ కూడా జరిగినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. పశు సంవర్ధక శాఖలో అధికారులు కాంట్రాక్టర్ మొయినుద్దీన్‌తో కలిసి అవినీతికి పాల్పడ్డట్టు ఏసీబీ నిర్ధారించింది. మొయిను–ద్దీన్ వెనుక ఉన్న రాజకీయ నాయకుడి పాత్రపై సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. ఆరు భోగస్ కంపెనీల పేరుతో పశుసంవర్ధక శాఖలో మొయినుద్దీన్ కాంట్రాక్ట్ తీసుకున్నాడు. నిధుల గోల్‌మాల్‌కు సంబంధించి పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చి విచారించనుంది.

# కరీంనగర్ నుండే ఎన్నికల శంఖారావం

### బోయిన్ పల్లి వినోద్ కుమార్ గెలుపు ఖాయం
### సాగునీరు,కరెంటు కష్టాలను తీర్చాలి
### మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్, మార్చ్ 04 ( ప్రజా జ్యోతి ) :**
తెలంగాణ ఉద్యమానికి ఊపిరినందించి బిఆర్ఎస్ ప్రస్థానానికి అండగా నిలిచిన కరీంనగర్ జిల్లా కేంద్రంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నట్లు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ఈనెల 12వ తేదీన కరీంనగర్ పట్టణంలో జరగనున్న భారీ బహిరంగ సమావేశానికి నియోజక వర్గ నలుమూలల నుండి




పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా బోయిన పల్లి వినోద్ కుమార్ అభ్యర్థిత్వాన్ని సీఎం కేసీఆర్ ప్రకటించారని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో టిఆర్ఎస్ పార్టీకి అధిక ఓట్లు రావడం జరిగిందని ఆయన ఎన్నికల సర్వే పరిశీలిస్తే బోయిన్ పల్లి వినోద్ కుమార్ ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో కనురెప్పపాటు కరెంటు పోలేదని కాంగ్రెస్ వచ్చింది కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. నాణ్యమైన కరెంటు సరఫరా లేకపోవడం తో పాటు సమయపాలన లేక రైతులకు మోటర్లు కాలుడు, పొలాలు బీడు వాడుతున్నాయని అన్నారు. స్థానికంగా చురుకైన వ్యక్తి మంత్రిగా ఉండి కూడా రైతుల పక్షాన నిలవకపోవడం బాధాకరమని అన్నారు. మేడిగడ్డ ను భూతద్దంలో పెట్టి చూపెట్టడం కాకుండా సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ర శ్రీహరి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్, ఎంపీపీలు లకావత్ మానస, మాలోత్ లక్ష్మి, ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

**రాయపోల్ మార్చి 4( ప్రజా జ్యోతి):**
రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామంలో రూ. ఎనిమిది లక్షలతో సైడ్ డ్రైన్స్ నిర్మాణానికి సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి ని అడ్డుకుంటే సహించే ప్రసక్తి లేదన్నారు. గ్రామాల అభివృద్ధిలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా భాగస్వాములు కావాలన్నారు. గ్రామాల్లో నియమించిన ప్రత్యేక అధికారులు. పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు అప్రమత్తంగా ఉండి గ్రామాల్లో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా తడిచిత్త పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని సూచించారు తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ. మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మున్నా నర్సింహారెడ్డి. రాష్ట్ర బీఆర్ఎస్ యువజన నాయకులు రాజిరెడ్డి ఇప్ప దయాకర్ తాసిల్దార్ దివ్య. ఎంపీ ఓ లక్ష్మీనారాయణ. ఎంపీటీసీ పిట్ల వెంకటయ్య. మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు. కర్నాల సత్యనారాయణ వెంకట్ గౌడ్. మండల నాయకులు గల్వా దయాకర్ రెడ్డి ఫలేంద్రం. దుర్గయ్య విష్ణువర్ధన్ రెడ్డి. రాజిరెడ్డి మురళి. మంజూర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**సిద్దిపేట (జగదేవపూర్) ప్రజాజ్యోతి :**
మండలంలోని మునిగడప గ్రామానికి చెందిన కారింగుల నాగమ్మ (70), తలారి స్వరూప(40) అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మృతుల కుటుంబ సభ్యులను కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు పరామర్శించి వారి కుటుంబాలకు 50 కేజీల బియ్యం, 2500 నగదును అందజేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ నాయకులు ప్రసాద్, మరాటి వెంకటస్వామి,



నెరెళ్లపల్లి గోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు చెందిన నాగమ్మ , స్వరూపలు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరం అన్నారు. మృతుల కుటుంబ సభ్యులను మానవత దృక్పథంతో కాంగ్రెస్ సేవాదళ్ తరుపున అందుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మచ్చేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లింగప్ప, మామిండ్ల కిషన్ యాదవ్, యాదగిరి చారి, గుర్రం వేద, సత్తయ్య, వడ్లకొండ శ్రీనివాస్, సామల భాస్కర్, అశోక్ , దోమట భాను చందర్, ముచ్చపతి జగదీశ్, గుర్రం అశోక్, సామల భాస్కర్, బాలస్వామి తదితరులు ఉన్నారు.

## కాకతీయ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**
స్థానిక సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులె ఉపాధ్యాయులైన వేళ విద్యార్థుల్లో పది




కాలాలపాటు ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయుడు భావిభారత సమాజ నిర్మాత అని కొనియాడారు. విద్యార్థి జీవితం తరగతి గదిలో నిర్మితమై ఉంటుందన్నారు. ఇలాంటి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన విద్యార్థులందరూ భవిష్యత్తులో వారు సమాజ సేవకై అంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ గా విష్ణు ప్రియ, డీఈవోగా మహన్య, కరస్పాండెంట్ గా అక్షిత వ్యవహరించారు. అనంతరం ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను అందించారు. విద్యార్థులు మాట్లాడుతూ. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సాధక బాధకాలను ఈరోజు తెలుసుకున్నామన్నారు. కాబట్టి సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని కొనియాడారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రాజీవ్ రహదారిపై రైతులు ధర్నా

**చిన్నకోడూరు మార్చి 4 (ప్రజా జ్యోతి):** పంటలు నష్టపోతే తమకు చావే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందించాలని రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. మండల పరిధిలోని రామునిపట్ల



గ్రామంలో రైతులు నిరసన వ్యక్తం చేశారు. మండలం పరిధిలోని మాచాపూర్ ఎల్లాయపల్లి ,కాసారంపల్లె ,కొత్తపల్లి గ్రామాల రైతులు సోమవారం రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. రాజీవ్ రహదారిపై గంటకు పైగా ధర్నా నిర్వహించడంతో అక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయిన సంఘటన స్థలానికి ,చిన్నకోడూర్ పోలీసులు,రాజగోపాల్ పేట ఎస్సై బాస్కర్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ రాజమల్లు .చేరుకొని రైతులకు సర్దిచెప్పి ధర్నా విరమింప చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఎల్ ఎస్ 3, ఎల్ ఎస్4, కాలువను పూర్తి చేసి నీరు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. అంతకుముందు గాడిచర్ల పల్లె, కొండెంగలగుట్ట, ఎల్లాయపల్లి గ్రామాల రైతులు రంగాయిపల్లె వద్ద వాగ్దానానికి దిగారు. మూడు రోజులలో నీరు అందించకపోతే తమ పంటలు పూర్తిగా ఎండిపోతాయని నష్టపోతున్నామని అన్నారు. పంటలు నష్టపోతే తమకు చావే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో రామకోటి సంస్థకు చోటు

**రాయపోల్ మార్చి 4 ప్రజా జ్యోతి**
భద్రాచల పుణ్యక్షేత్రంలో సీతారాముల కల్యాణానికి గోటితో వొలిచిన తలంబ్రాలు మాత్రమే ఉపయోగిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ధార్మిక సంస్థలను ఎంపిక చేయగా ఇందులో రామకోటి సంస్థ ఉండడం విశేషం. తలంబ్రాలు గోటితో వొలిపించి తిరిగి దేవస్థానానికి అందించే అద్భుత అవకాశాన్ని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజానికి మళ్ళీ అవకాశం దక్కింది. గత 25 సంవత్సరాల నుండి నిర్విరామంగా రామ నామమే ప్రాణంగా రామకోటి వ్రాపిస్తున్న ఆధ్యాత్మిక కృషి, పట్టుదలను భద్రాచల దేవస్థానం గుర్తించి కోటి తలంబ్రాల దీక్షలో స్థానం కల్పించింది.
సోమవారం నాడు 150కిలోల గోటి తలంబ్రాలకు ప్రత్యేక పూజలు జరిపి భద్రాచల దేవస్థాన ఏఈవో శ్రవణ్ కుమారు గారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు



రామకోటి రామరాజు గారిని దేవస్థానంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించి గోటి తలంబ్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏఈవో శ్రవణ్ కుమార్ గారు మాట్లాడుతూ గత సంవత్సరం రామకోటి సంస్థకు 20కిలోల వడ్లను ఇచ్చామని వేలాది భక్తులచే గ్రామ గ్రామాన తిరిగి గోటితో వొలిపించి తిరిగి కల్యాణానికి అందించించారు. ఆ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించినందుకు గాను ఈ సంవత్సరం ఏకంగా 150కిలోల గోటి తలంబ్రాలను (వడ్లను) అందించామని తెలిపారు. ఏ సంస్థకు ఇంత పెద్ద అవకాశాన్ని ఇవ్వలేదని కేవలం రామకోటి సంస్థకు మాత్రమే ఇచ్చామని రామకోటి రామరాజు చేస్తున్న ధ్యాత్మిక భక్తి అమోఘమని భద్రాచల దేవస్థానం తెలిపింది.

## టీనేజర్‌కు అరుదైన క్యాన్సర్..

### సాయం అందించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి4:** బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న.. నవీన్ అనే టీనేజర్ పరిస్థితి గురించి సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు.త్వరితగతిన బాధితుడి కుటుంబ సభ్యుల్ని సంప్రదించి.. అవసరమైన వైద్య సాయం చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వమే సదరు టీనేజర్ చికిత్సకు అన్ని ఖర్చులు భరిస్తుందని స్పష్టం చేశారు. నవీన్‌కు పూర్తిగా నయమయ్యేంత వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిందిగా నిమ్స్ డాక్టర్లను సీఎం రేవంత్ కోరారు. నవీన్ ఈ అరుదైన క్యాన్సర్ మహమ్మారిని జయించి, పూర్తి ఆరోగ్యవంతుడై మన మధ్యకు రావాలని సీఎం ఆకాక్షించారు.



‘ 18 ఏళ్ల పిన్న వయస్సులోనే నవీన్ బ్లడ్ క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్నాడు. అతన్ని హైదరాబాద్లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. టెస్టులు చేసిన డాక్టర్లు.. చేయాల్సిన సర్జరీ ఆరోగ్య శ్రీ పరిధిలోకి రాదని.. నవీన్‌ను డిశ్చార్జ్ చేస్తామని అతడి పేరెంట్స్ చెప్పారు. బాధిత టీనేజర్ చాలా పేద కుటుంబానికి చెందినవాడు. ఈ క్యాన్సర్ ట్రీట్మెంట్‌కు ఖర్చు చేసే స్థోమత వారికి లేదు. ఆ కుటుంబం అంతా ఇప్పుడు నైరాశ్యంలో ఉంది. దాంతో రాష్ట్ర ప్రభుత్వం నవీన్‌కు ఆలస్యం లేకుండా చికిత్స అందించాలని వేడుకుంటున్నాం’ అని సోషల్ మీడియాలో ఓ వ్యక్తి కోరారు. ఆస్పత్రిలో నవీన్ ఉన్న ఫోటోలను, కేసు ఫైళ్లను కూడా ఆ పోస్టుకు జత చేసి.. సీఎం రేవంత్ రెడ్డి, సీఎంవోను ట్యాగ్ చేశారు.కొద్ది గంటల్లోనే ఈ పోస్ట్ సీఎం రేవంత్ రెడ్డికి రీచ్ అయింది. వెంటనే కదిలిపోయిన సీఎం.. నవీన్‌కు ఎలాంటి ఆలస్యం లేకుండా చికిత్స అందేలా చూడాలిని అధికారులను ఆదేశించారు.

# గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

### గీత పారిశ్రామిక సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్

**హుస్నాబాద్, మార్చ్ 04 ( ప్రజా జ్యోతి ):**
గౌడ సోదరుల ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని గీత పారిశ్రామిక సంఘం (సొసైటీ) అధ్యక్షులు పూదరి వరప్రసాద్ గౌడ్



పిలుపునిచ్చారు.సోమవారం రోజునహుస్నాబాద్ పట్టణంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి వద్ద ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఐక్యవేదిక పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విద్యార్థి దశలోనే ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు రాజకీయ అరంగేట్రం చేసి విద్యార్థుల సమస్యల పరిష్కారించి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర మార్కుపెడ్ చైర్మన్ గా మార్కెట్ రంగంలో పెను మార్పులు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రభాకర్ గౌడ్ నిరంతరం శ్రమిస్తూ పార్లమెంట్ సభ్యులు గా అనేక సేవలందించారు జిల్లా కేంద్రంలో పాస్పోర్ట్ కేంద్రం కేంద్రీయ విద్యాలయం, కరీంనగర్ నుండి తిరుపతికి రైలు,బీడీ కార్మికులకు నిరంతర వైద్యశాల ఏర్పాటు,విద్యార్థుల కోసం గౌడ హాస్టల్ కరీంనగర్ లో, వేములవాడ లో గౌడ సత్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.
ఉమ్మడి జిల్లా లో అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 10 తారీఖున ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాచెర్ల ప్రసాద్



గౌడ్ మాజీ కార్పొరేటర్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్,జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మాచెర్ల అంజన్న గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు పచ్చిమట్ల రాజయ్య గౌడ్ , తాళ్లపల్లి మల్లేశం గౌడ్, తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కోహేడ కొమరయ్య గౌడ్ , బండి కుమార్ గౌడ్,మాజీ ఎంపిటిసి బొమ్మగాని హరిబాబు గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు నాయకులు బొంగోని శ్రీనివాస్ గౌడ్ , పూదరి శ్రీనివాస్ గౌడ్,జాగిరి రవీందర్ గౌడ్,మంద శ్రీనివాస్ గౌడ్,రవీందర్ గౌడ్, బొమ్మగాని సమ్మయ్య గౌడ్,మామిడి తిరుపతి గౌడ్,బొమ్మగాని ఎల్లయ్య గౌడ్,పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,బండారి కృష్ణయ్య గౌడ్,ముంజ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం పట్టని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

### హుస్నాబాద్ బస్తీ దావఖనలో డాక్టర్ లేడు మందు గోలీలు లేవు
### సమయపాలన లేదు... రోజు వైద్యులు విధులకు రారు
### సర్కారు దావఖనల్లో బయోటిక్స్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి
### అకస్మిక తనిఖీలు చేయాలని కలెక్టర్ కు సిపిఐ విజ్ఞప్తి వినతి

**హుస్నాబాద్, మార్చి 04 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్నా వైద్యులు విధులకు సమయపాలన పాటించకుండా వైద్యులు రోజు విధులకు హాజరు కావడం లేదని అందువల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య దినదినం సోమవారం హుస్నాబాద్ పట్టణం గోదాం గడ్డలోని బస్తీ దావఖనలో డాక్టర్ అందుబాటులో లేడు మందు గోలీలు లేవంటే జిల్లా అధికార యంత్రాంగం నిద్రావస్థలో ఉన్నారని అన్నారు. వెంటనే నూతన జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజా ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య అధికారులపై సమగ్రంగా విచారణ




పెరుతున్నప్పటికి వారిని పరిక్షించి రోగ నిర్ధారణ పరీక్షలు చేసే యంత్రాలు పని చేయకపోవడం రక్త నామునాలు సేకరించి రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులుకు ఏమాత్రం సంబంధం లేనట్టుగా వ్వవహారించడం సరైంది కాదని వైద్యుల పని తీరు మారలనీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ అధికారులకు సూచించారు.సోమవారం గడిపె మల్లేశ్ విలేఖరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలోని గోదాం గడ్డలోని బస్తి దావఖనలో సోమవారం డాక్టర్ అందుబాటులో లేడు మందు గోలీలు లేవంటే ప్రభుత్వ వైద్య అధికారులకు ప్రజా ఆరోగ్యం పట్ల ఎంత శ్రద్ధ వుందో అర్థం అవుతుందని అన్నారు. గత నెల ఫిబ్రవరి 29న, మార్చి1హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని 50 పడకల ఆసుపత్రికి వచ్చిన రోగులను గురువారం ఒక్కరే వైద్యులు విధులకు హాజరై రోగులను ఏమాత్రం పట్టించు కోకపోవడం వల్ల చిన్న సమస్యలతో ఆసుపత్రికి వస్తే చికిత్స అందించకుండా వెంటనే వరంగల్ ఎంజిఎం కరీంనగర్, సిద్దిపేట ప్రధాన ఆసుపత్రులకు108 ద్వారా 8 కేసులను పంపించారని తెలిసిందని అన్నారు. మార్చి1న శుక్రవారం నాడు 8, 9 వార్డు ప్రజలకు ఆరెపల్లిలో వైద్య సేవలు నిర్వహించాల్సిన ఎఎన్ఎం శ్రీరాముల ఇందిరా నిర్వహకం వల్ల వైద్య ఆరోగ్య శాఖ అధికారులు19 వార్డులోని ఏసుక్రీస్తు ప్రార్ధనలు జరిగే చర్చల్లో వైద్య సేవలను అందించారంటే జిల్లా వైద్య ఆధికారుల పర్యవేక్షణ ఎంత చక్కగా వుందో అర్థం చేసుకోవచ్చని జిల్లా వైద్య విధాన పరిషత్ డి.సి.హెచ్, జిల్లా వైద్యాధికారుల పనితీరు అంకిత భావం అద్దం పడుతుందని ఘాటుగా విమర్శించారు. మార్చి4 జరిపించి బాధ్యతలు మరిచిపోయిన ఆధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిసి కెమెరాలు, సమయపాలన పాటించడం కొసం



బయోమెట్రిక్ విధానం తక్షణమే అమలు చేసి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మందులు గోలీలను అందుబాటులోకి తెచ్చేకు జిల్లా కలెక్టర్ కృషి చేసి ప్రభుత్వ కార్యాలయాల్లో ఆధికారుల పనితీరు మెరుగు పడడానికి అకస్మిక తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఎగ్గోజు సుదర్శన్ చారి, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, ఎండి అక్బర్, తదితరులు పాల్గొన్నారు.